క్లుప్తంగా

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్ పేటలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ తాల్లపెల్లి స్వామి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కప్పె శ్రీశైలం పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో అమృత్ పథకం కింద మంజూరైన రూ.12 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్, మెయిన్ రోడ్డు విస్తరణ పనులను గురువారం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రోడ్డు నిర్మాణం పనుల జాప్యంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ డీఈ మనోహర, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు


జిలకర రవి

గుండాల : ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పలువురి ప్రశంసలు అందుకున్నాడు మండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన జిలకర రవి. ఇటీవల విడుదలైన డీఎస్సీలో ఎస్జీటీ, పీఈటీ ఉద్యోగాలు సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన జిలకర రవి ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించడంతో ఆయను పలువురు అభినందించారు.

ఎల్ఈడీ లైట్లు అందజేత


ఎల్ఈడీ లైట్లు అందజేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని రాంచంద్రాపురం, గంగసానిపల్లి గ్రామ పంచాయతీలకు ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఎల్ఈడీ లైట్లను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్వంగ చందు, ఎడమ పెంటయ్య, ఉపేందర్, బండ శ్రీశైలం, చింతల శ్రీశైలం, సుర్వంగ స్వామి, ఉడుత శ్రీనివాస్, సురుపంగ లాజర్, చింతల జహంగీర్, పబ్బాల మనోజ్, చర్లపల్లి మణికంఠ పాల్గొన్నారు.


సైబర్ నేరాలపై అవగాహన

అడ్డగూడూరు : మండల కేంద్రంలో గురువారం ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ పేరుతో వచ్చే ఫేక్ ఫోన్‌కాల్స్ నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వర్, హెడ్ కానిస్టేబుల్ రామనర్సయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామానికి చెందిన తొంట చిన్న మల్లమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం ఆ కుటుంబాన్ని సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పేలపూడి మధులు పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లం రమేష్, కప్పె మల్లేష్, బీసు అనిల్, తొంట సుగుణమ్మ, మల్లేష్, దిలీప్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని ఆహ్వానించిన యువకులు


బండి సంజయ్‌ను కలిసిన యువజన సంఘం సభ్యులు

వలిగొండ : మండలకేంద్రంలోని శివాజీ యువజన సంఘం సభ్యులు గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. దుర్గామాతా శోభాయాత్రకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి శివకుమార్, మైసోల్ల హరీష్, మాటూరి నితిన్, మాటూరి ప్రభాస్, షీలోజు దుర్గా ప్రసాద్, యాశ్వంత్ పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

వలిగొండ : మండలంలోని జాలకాల్వ, ధర్మారెడ్డి కాల్వ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల వైర్లు దొంగతనాలు చేస్తున్న దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. విద్యుత్ మోటారు వైర్లను దొంగిలిస్తున్న వారిని పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు.

అంబరాన్నంటిన సద్దుల సంబరం

జిల్లా వ్యాప్తంగా గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో, చెరువులు, కుంటల వద్ద ఉంచి ఆడి పాడారు. గౌరమ్మకు పూజలు చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : స్వర్ణకారుల వీధిలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు


భూదాన్‌పోచంపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


భూదాన్‌పోచంపల్లి : వంకమామిడిలో..


ఆలేరురూరల్ : బతుకమ్మ ఆడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత


బీబీనగర్ : బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న యాంకర్ శివజ్యోతి


యాదగిరిగుట్ట రూరల్ : వంగపల్లిలో..


రాజాపేటలో..


గుండాల : బతుకమ్మలతో వస్తున్న మహిళలు


ఆత్మకూరు(ఎం) : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఐలయ్య


చౌటుప్పల్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


రామన్నపేట: ఇంద్రపాలనగరంలో..


మోత్కూరు : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


మోటకొండూర్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


వలిగొండలో..


బొమ్మలరామారం: మర్యాలలో..


ఆత్మకూరు(ఎం)లో..


బీబీనగర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


భువనగిరి : కన్యకాపరమేశ్వరాలయంలో..


ఆత్మకూరు(ఎం) లో..


చౌటుప్పల్ : మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు


రామన్నపేట : వెల్లంకి శివాలయం వద్ద..


సంస్థాన్ నారాయణపురంలో..


భువనగిరి పెద్ద చెరువు వద్ద..


బతుకమ్మలతో మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సతీమణి, కుమార్తె


బతుకమ్మలను తీసుకువస్తున్న యువతులు, చిన్నారులు, మహిళలు


రామన్నపేట : వెల్లంకిలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు


సంస్థాన్ నారాయణపురం: చిమిర్యాలలో చండీయాగంలో పాల్గొన్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి : బీసీ కాలనీలో అన్నదానం చేస్తున్న దాతలు


చౌటుప్పల్ : హనుమాన్‌నగర్ కాలనీలో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


మోటకొండూర్ : దుర్గామాత వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు


మోత్కూరు : దుర్గామాత వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు


ఆత్మకూరు(ఎం)లో..

రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని వినతి


ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న భూ నిర్వాసితులు

చౌటుప్పల్ : రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ భూ నిర్వాసితులు గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మొదట రూపొందించిన అలైన్‌మెంట్‌ను మార్చి పేదలను రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారంగా ఔటర్‌రింగ్ రోడ్డుకు రీజినల్ రింగ్‌రోడ్డుకు నడుమ దూరం 40కిలో మీటర్లు ఉండాలని కేవలం భువనగిరి, చౌటుప్పల్‌లో మాత్రమే 28కిలోమీటర్లకు కుదించారని తెలిపారు. జంక్షన్ మూలంగా చౌటుప్పల్ పట్టణం రెండుగా విభజనకు గురవుతుందని వాపోయారు. ఎంతో మంది తీవ్ర నష్టపడాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమస్యను చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, భూనిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక రామలింగం, చింతల ప్రభాకర్‌రెడ్డి, సందగళ్ల మల్లేష్, బోరెం ప్రకాష్‌రెడ్డి, చింతల సుధాకర్‌రెడ్డి, జాల వెంకటేశ్, వల్లూరి బోవయ్య, దబ్బేటి రాములు, జాల శ్రీశైలం, గంట్ల బుచ్చిరెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప మానవతా వాది రతన్ టాటా


రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : ప్రముఖ వ్యాపారవేత్త రతన్ టాటా గొప్ప మానవతా వాది అని సామాజిక ఉద్యమ నాయకుడు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్ టాటా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పరిశ్రమలను నెలకొల్పారన్నారు. సామాజిక ఉద్యమ నాయకులు బట్టు రాంచంద్రయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వారి కంపనీలను కొనుగోలు చేసి, వారినే కార్మికులుగా నియమించి మన దేశ ప్రతిష్టను రతన్ టాటా ఉన్నత స్థానంలో ఉంచారన్నారు. 40కంపెనీలు స్థాపించి లక్షలాది మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ రతన్ టాటాకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాక జహంగీర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడమే లక్ష్యం


చిన్నారులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి

రామన్నపేట : ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడం ఏబీఆర్ నాగమణిట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాలొన్న భజన భక్తులకు, మహిళలకు, చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపోలు నర్సింహ, మేక అశోక్‌రెడ్డి, అప్పం రామేశ్వరం, రాపోలు రమేష్, సూదుల చంద్రారెడ్డి, కంకల మల్లేశం, బల్గూరి రవి, లింగస్వామి కొంగరి జంగయ్య, గంజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రమణేశ్వరంలో శ్రీచక్ర ప్రతిష్ఠాపన


అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రమణానంద మహర్షి

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో గల రమణేశ్వరం శివశక్తి శిరిడీ సాయి అనుగ్రహ మహాపీఠంలో ప్రపంచ చరిత్రలో రమణానంద మహర్షి నూతన అధ్యాయం ప్రారంభించారు. ప్రపంచంలో ఎక్కడా లేని 9 అడుగుల శ్రీచక్ర ప్రతిష్టాపన చేసి భారత దేశచరిత్రలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేరు శ్రీచక్రాలయంలో మహారుద్రుని 9 అడుగుల పంచలోహ విగ్రహానికి అభివాసాలు, ద్రవ్యసమర్పణ, యంత్ర ప్రతిష్ట చేసి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. గురువారంతో 1022 శ్రీచక్రాలు, 33 శివలింగాలు, దేవతావిగ్రహ మూర్తుల ప్రతిష్టలు నిర్వహించారు.

చౌటుప్పల్‌లో నగర సంకీర్తన


నగర సంకీర్తనలో పాల్గొన్న భావనాఋషి కళానికేతన్ సభ్యులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో శ్రీభావనాఋషి కళానికేతన్ ఆధ్వర్యంలో గురువారం నగర సంకీర్తన– ఆధ్యాత్మిక నీరాజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పురవీధుల గుండా మీదుగా భక్తిశ్రద్ధలతో భజన చేసుకుంటూ సంకీర్తనం చేశారు. ఈ సందర్భంగా భావనాఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బడుగు శ్రీరాములు మాట్లాడుతూ సంకీర్తనం ప్రతిఒక్కరిలో దైవసంపత్తిని, శక్తిసమూపార్జన కలుగజేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోలోజు రాజుచారి, సభ్యులు గోశిక పురుషోత్తం, గుర్రం నర్సింహ్మా, గోశిక రవీందర్, నోముల రఘునాథ్, కర్నాటి శ్రీశైలం, పోలోజు వెంకటాచారి, కందగట్ల ఆనంద్, పాల్గొన్నారు.

నేడు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ

రామన్నపేట : గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న కాటమయ్య రక్ష కిట్లను శుక్రవారం నకిరేకల్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళా రైతులకు చీరలు అందజేత

రాజాపేట : మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు మహిళా రైతులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాకల్ల ఉపేందర్. కుమ్మరి లక్ష్మణ్, రాజయ్య, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

భూమి పూజకు తరలిరావాలి

మోత్కూరు : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధాల సంఘాల బాధ్యులు తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ మోత్కూరు పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మోత్కూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, నాయకులు పైళ్ల సోమిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, రాచకొండ బాలరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మలిపెద్ది మల్లారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, కౌన్సిలర్లు కుమారస్వామి, గనగాని నర్సింహ్మా, బయ్యని రాజు, మెంట నగేష్, లెంకల వేణు, బండారు వెంకట్‌రెడ్డి, కోమటి మత్స్యగిరి, వీరస్వామి, సోమనర్సయ్య, చిర్రబోయిన కొమురయ్య, రాములు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

ఆలేరు రూరల్: మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి శ్రీనివాస్, రాజు, నరసింహులు, ఆంజనేయులు, శ్రీనివాస్, యాదగిరి, భిక్షపతి, జహాంగీర్, సురేష్, శ్రీకాంత్, శివకుమార్, ప్రకాష్, రాజేష్ పాల్గొన్నారు.